## 9 నుంచి డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 7: ఇయర్‌వైజ్ స్కీంలో 2017 సంవత్సరం కంటే ముందున్న కాకతీయ విశ్వవిద్యాలయ బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థుల డిగ్రీ వార్షిక (సప్లిమెంటరీ) పరీక్షలు ఈనెల 9వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని, దీనికి సంబంధించిన సిలబస్‌లు అన్ని కాలేజీల ప్రిన్సిపాల్ వద్ద ఉన్నాయని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.తిరుమలదేవి ఒక ప్రకటనలో తెలిపారు. www.kuonline.co.in, www.kuexams.orgలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సైనసైటీస్ సతాయిస్తుందా..**

★నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం, శ్వాసాడక పోవడం ఉంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-315035

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**RENT**

★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212.
NTW-321567

**PLOT FOR SALE**



★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183– 300 చ॥గ॥ల ప్లాట్స్, గ॥ 19,999/– బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932

**HOUSE FOR SALE**

★Near Water Tank, Nakkalagutta (Prime Location), Hanamkonda. 427 Sq.Yards House for Sale, Cont: 7731060830, 7036843690.
NTW-00

**WANTED**

★Wanted Pharmacy Manager, HR Manager, Maintenance (MEP) Manager, Front Office Executive, Financial Counsellor for reputed Warangal Hospital. Cont: 7337313271, 9949499959.
NTW-00

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516.
NT-318390

★**Wanted ITI/Diploma Candidates** (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
NT-318339

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# నిట్‌లో విజిలెన్స్‌పై అవగాహన



అవగాహన కార్యక్రమంలో రాకేశ్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రసాద్, నిట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (పార్ట్ టైమ్) ప్రొఫెసర్ ఎ.వేణుగోపాల్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 7: నిట్‌లో విజిలెన్స్‌పై శనివారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఎన్‌ఐటీలోని అధ్యాపకులు, సిబ్బందికి లెక్చరర్ సిరీస్‌ను బోస్ హాల్‌లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. 17 ఏండ్ల పాటు భారతదేశంలో పారదర్శకత, ఆర్టీఐ ప్రచారకర్త అయిన రాకేశ్ పాల్గొని సమాచార హక్కు చట్టం, ప్రక్రియ, ప్రాముఖ్యంపై మాట్లాడారు. 135 దేశాలకుపైగా సమాచార హక్కు చట్టం అమలులో ఉందని, ఈ చట్టాన్ని అమలు చేస్తున్న 62వ దేశంగా భారత్ ఉందని తెలిపారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సీఎస్ ఆర్ కే ప్రసాద్ సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యం, దేశ పౌరులకు ఇది ఎలా పారదర్శకతను జోడించగలదో అనే అంశంపై మాట్లాడారు. సమాచార హక్కు చట్టం ప్రతి ప్రభుత్వోద్యోగిని చూసే మూడో కన్ను వంటిది, ఇది వ్యవస్థ యొక్క మెరుగైన పనితీరును కల్పిస్తుందన్నారు. నిట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (పార్ట్ టైమ్) ప్రొఫెసర్ ఎ.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల వెల్లడి, ఇన్ ఫార్మర్స్ రిజల్యూషన్‌ను రక్షించడం గురించి అవగాహన పెంపొందించడంపై నవంబర్ 15 వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డీన్ లు, విభాగాధిపతులు, అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య


దండు రమాదేవి(ఫైల్)

సంగెం, అక్టోబర్ 7: హద్దురాయి విషయంలో ఓ మహిళను దూషించడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ఆశాలపల్లికి చెందిన దండు వీరస్వామి, దండు సమ్మయ్య, దండు సదయ్య అన్నదమ్ములు. దండు సమ్మయ్య భార్య రమాదేవి పేర గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరైంది. దీంతో అన్నదమ్ములైన దండు వీరస్వామి, దండు సదయ్య హద్దురాయి విషయంలో సమ్మయ్య, అతడి భార్య దండు రమాదేవి(47) పిల్లర్ నిర్మిస్తుండగా గొడవపడ్డారు. ఈ నెల 6న పెద్దమనుషులు వచ్చి చెప్పినప్పటికీ వినకుండా ఆమె దూషించడంతో మనస్తాపం చెంది ఇంట్లోని పురుగులమందు తాగింది. వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందింది. ఆమె మృతికి కారకులైన దండు వీరస్వామి, వసంత, దండు సదయ్య, స్వరూపపై చర్యలు తీసుకోవాలని మృతురాలి భర్త సమ్మయ్య పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నలుగురిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎం.భరత్ తెలిపారు.

## ఈనెల 9 నుంచి హడప్‌సర్ ఎక్స్‌ప్రెస్ కాజీపేట వరకు పొడిగింపు

కాజీపేట, అక్టోబర్ 7: హడప్‌సర్ ఎక్స్‌ప్రెస్ (వారంతపు) రైలును ఈనెల 9 తేదీ నుంచి కాజీపేట రైల్వే జంక్షన్ వరకు పొడిగించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని హైదరాబాద్ దక్కన్(నాంపెల్లి)–హడప్‌సర్, హడప్‌సర్–హైదరాబాద్ దక్కన్ (నాంపెల్లి) ల మధ్య వారంలో మూడు రోజుల పాటు నడిచే (వారంతరపు) 17014/17013 రైలును ఈనెల 9వ తేదీ నుంచి రాక పోకల్లో కాజీపేట రైల్వే జంక్షన్ వరకు పొడిగించి నడుపుతున్నట్లు తెలిపారు. ఈ పొడిగించిన రైలుకు ఈనెల 9 నుంచి కాజీపేట రైల్వే జంక్షన్ నుంచి హడప్‌సర్ రైల్వే స్టేషన్ల మధ్యలో ఆగే ముఖ్య రైల్వేస్టేషన్‌ల వరకు రిజర్వేషన్ టికెట్‌లను పొందవచ్చని రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైలు ద్వారా జిల్లా, నగర, కాజీపేట పట్టణ ప్రజలు నేరుగా పూణే వరకు రాత్రి ప్రయాణం చేయవచ్చని వివరించారు.

## గడ్డిమందు తాగి ఆత్మహత్య

నయీంనగర్, అక్టోబర్ 7: గడ్డి మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కేయూసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గుండ్ల సింగారానికి చెందిన నాంపల్లి మొగిళి ఈనెల 3న అతిగా మద్యం తాగి ఇంటికి రావడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో అతడు గడ్డిమందు తాగాడు. అదేరోజు దవాఖానకు తరలించగా శనివారం మృతి చెందాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు ‘డబుల్’ ఇండ్ల గృహప్రవేశం

ఆత్మకూరు, అక్టోబర్ 7 : మండలంలోని గూడెప్పాడ్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ ఇండ్ల సామూహిక గృహప్రవేశం ఆదివారం ఉదయం 8.30 గంటలకు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేయించనున్నట్లు సర్పంచ్ శ్రీలతారామకృష్ణారెడ్డి శనివారం తెలిపారు. కాగా, మండలంలోని సంబంధిత అధికారులు, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మార్కెట్ చైర్మన్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్, డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

## కరెంట్ తీగలు తాకి.. పత్తి లారీకి మంటలు

కాశీబుగ్గ, ఆక్టోబర్ 7: నగరంలోని ఎనుమాముల మార్కెట్ సమీపంలో శనివారం పత్తి లారీకి నిప్పంటుకొని స్వల్ప ఆస్తి నష్టం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. పత్తి లోడ్‌తో మహబూబాబాద్ నుంచి గుజరాత్ రాష్ట్రానికి వెళ్తుండగా మార్గమధ్యలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు చేరుకుంది. ఈ క్రమంలో మార్కెట్ సమీపంలో లోడును మరోసారి సరిచేసుకుని, బయల్దేరుతుండగా విద్యుత్ తీగలు పత్తిబస్తాలకు తగిలి స్వల్పంగా నిప్పురవ్వలు చెలరేగాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి డ్రైవర్ మార్కెట్‌లోని ఫైర్ స్టేషన్‌కు లారీని తరలించారు. ఇంతలో అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే కొన్ని పత్తి బస్తాలు కాలిపోయాయి. రూ.10లక్షల విలువైన పత్తిని కాపాడినట్లు తెలిపారు. సుమారు రూ.50వేల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ సరుకు మహబూబాబాద్‌కు చెందిన వ్యాపారి సలాసర్ ఎంటర్ ప్రైజెస్‌కు చెందినదిగా గుర్తించారు. ఫైర్ అధికారి ఎస్ఎఫ్‌వో శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.


మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

# కుంటలో బైక్ పడి.. తల్లీకొడుకు మృత్యువాత


మృతులు తల్లి రాజేశ్వరి, కుమారుడు చోటు

నడికూడ, అక్టోబర్ 7: తల్లీ కొడుకు అనుమానాస్పదంగా కుంటలో పడి మృతిచెందిన ఘటన మండలంలోని నర్సక్కపల్లి శివారులో జరిగింది. పరకాల సీఐ వెంకటరత్నం, మృతురాలి తల్లి కథనం ప్రకారం.. వరంగల్ నగరం శంభునిపేటకు చెందిన పస్తెం సమ్మక్క–రాజేందర్ పెద్ద కుమార్తె రాజేశ్వరి(25)ని మండలంలోని నర్సక్కపల్లికి చెందిన తూర్పాటి రమేశ్‌తో నాలుగేండ్ల క్రితం వివాహం జరిపించారు. ఆరు నెలల తర్వాత అత్తింటి వేధింపులు పెరిగాయి. పంచాయితీలో పెద్ద మనుషులు సర్ది చెప్పారు. వారికి కొడుకు చోటు(3) ఉన్నాడు. కొంత కాలంగా రమేశ్ వేరే అమ్మాయితో వివాహేతర సంబంధం పెట్టుకుని, భార్యను వేధింపులకు గురిచేసేవాడు. అప్పటికే గర్భిణీ అయిన రాజేశ్వరి, కొడుకుతో శుక్రవారం బైక్‌పై సీకేఎం దవాఖానకు తీసుకెళ్లి, తిరిగి వస్తుండగా నేతానికుంటలో పడిపోయారు. ప్రమాదంలో రాజేశ్వరి, కుమారుడు చోటు మృతి చెందారు. పోలీసులు సాయంత్రం కుమారుడి మృతదేహం తీయగా, రాజేశ్వరి మృతదేహం శనివారం ఉదయం బయటకు తీశారు. మృతురాలి తల్లి సమ్మక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. తల్లీ కొడుకు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## దత్తత గ్రామాల్లో మిగిలిన పనులను పూర్తి చేయండి

హనుమకొండ సబర్బన్, అక్టోబర్ 7: దత్తత గ్రామాల్లో మిగిలిన పనులను పూర్తి చేయాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. శనివారం హనుమకొండలోని నక్కలగుట్టలోని విద్యుత్ భవన్‌లో సీజీఎంలతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ట్రిప్పింగ్స్, బ్రేక్‌డౌన్స్, అంతరాయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గిరి వికాసం, పుడ్ ప్రాసెసింగ్, టీఎస్ ఐపాస్, టవర్స్, ఈవీ చార్జింగ్స్ స్టేషన్లకు సర్వీసుల మంజూరుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. రూ.50వేల పైబడిన బకాయిలను వసూలు చేయాలని, డిజిటల్ పేమెంట్స్ పెంచేలా ప్రోత్సాహించాలని సూచించారు. డైరెక్టర్లు బీ వెంకటేశ్వరరావు, పీ సంధ్యారాణి, పీ మోహన్‌రెడ్డి, పీ తిరుపతిరెడ్డి, సీజీఎంలు టీ సదర్‌లాల్, కిషన్, అశోక్, రాజుచౌహన్, ప్రభాకర్, భీకంసింగ్, రవీంద్రనాథ్, రమేశ్, వెంకటేశం, అనిల్ పాల్గొన్నారు.